DCB BANK

# *భారతదేశంలో మొట్టమొదటి ఆధార్ ఆధారిత ఐరీస్ ఐ స్కాన్ కస్టమర్ వెరిఫికేషన్ సేవలతో పాటుగా ఆధార్ ఆధారిత ఫింగర్‌ప్రింట్ ఏటీఎం మరియు తెలంగాణాలో మూడు నూతన శాఖలను ప్రారంభించిన డీసీబీ బ్యాంక్*

- మంచిర్యాల్, మోతె, నర్సాపూర్ శాఖలలో రైతులు, ఇండివిడ్యువల్ వ్యవసాయ వ్యాపారాలు, స్వీయ వ్యాపారాలు మరియు స్మాల్ అండ్ మీడియం ఎంటర్‌ప్రైజస్ (ఎంఎస్‌ఎంఈ అండ్ ఎస్‌ఎంఈ)లకు బ్యాంకింగ్ సౌకర్యాలను అందించనున్నాయి.

- ఆధార్ ఆధారిత ఐరీస్ స్కాన్, ఫింగర్ ప్రింట్ ఏటీఎం ద్వారా నూతన సాంకేతికతను తెలంగాణాలో పరిచయం చేసిన బ్యాంక్

మంచిర్యాల్, జూన్ 15, 2017 ః నూతన తరపుప్రైవేట్ రంగ బ్యాంక్ డీసీబీ బ్యాంక్ నేడు నూతన సేవలు – భారతదేశంలో మొట్టమొదటి ఆధార్ ఆధారిత ఐరీస్ ఐ స్కాన్ కస్టమర్ వెరిఫికేషన్‌మరియు ఆధార్ ఆధారిత ఫింగర్‌ప్రింట్ ఆపరేటెడ్ ఏటీఎంను తెలంగాణాలో ప్రారంభించింది. ఈ సేవలు వినియోగదారుల ఆధార్ నెంబర్, ఐ స్కాన్ మరియు ఫింగర్ ప్రింట్ ఇంప్రెషన్ ఉపయోగించుకుంటాయి. డీసీబీ ఏటీఎంను సాధారణ ఏటీఎం/డెబిట్‌కార్డుతో సైతం ఉపయోగించవచ్చు. ఈ ఆవిష్కరణలను మంచిర్యాల్, మోతె, నర్సాపూర్‌లలో మూడు నూతన శాఖల ప్రారంభంతో చేశారు.

తెలంగాణాలోని డీసీబీ బ్యాంక్ శాఖలలో విస్తృత శ్రేణి బ్యాంకింగ్ ఉత్పత్తులను రైతులు, ఇండివిడ్యువల్ వ్యవసాయ వ్యాపారాలు, స్వీయ వ్యాపారాలు మరియు స్మాల్ అండ్ మీడియం ఎంటర్‌ప్రైజస్ (ఎంఎస్‌ఎంఈ అండ్ ఎస్‌ఎంఈ)లకు అందించనున్నారు. ఈ బ్యాంక్ ఋణాలను ట్రాక్టర్లు, డెయిరీ, క్రాప్, ల్యాండ్ డెవలప్‌మెంట్, అగ్రి ప్రాసెసింగ్ కార్యకలాపాలతో పాటుగా హైటెక్ ఫార్మింగ్ అయినటువంటి గ్రీన్ హౌస్‌లకు సైతం అందిస్తుంది. అలాగే వేర్‌హౌస్ కన్‌స్ట్రక్షన్ లోన్, వేర్‌హౌస్ రిసిప్ట్‌లకు అనుగుణంగా ఋణాలు, బంగారానికి ఋణాలు, ఎంఎస్‌ఎంఈలకు ఋణాలు, విదేశీ మారకద్రవ్యం మరియు వ్యక్తులు, రైతులు, వ్యాపారవేత్తలు, వ్యాపారాలకు నగదు నిర్వహణ సేవలను సైతం అందించనుంది.

డీసీబీ బ్యాంక్ యొక్క ఆర్థిక సమ్మిళిత కార్యక్రమాలు మైక్రో డిపాజిట్లు మరియు గతంలో బ్యాంకింగ్ వ్యవస్థ సేవలు అందుబాటులో లేని అల్పాదాయ వర్గాల సేవింగ్స్ ఖాతాలపై దృష్టి కేంద్రీకరించింది. నూతన ఖాతాదారులకు ఆర్థిక సాహిత్య క్యాంప్‌లను సైతం బ్యాంక్ అందిస్తుంది.

డీసీబీ బ్యాంక్ అత్యుత్తమ ఫిక్స్‌డ్ డిపాజిట్ (ఎఫ్‌డీ) వడ్డీరేట్లను 2–5 సంవత్సరాల డిపాజిట్లపై అందిస్తుంది. బ్యాంకు యొక్క సీనియర్ సిటిజన్ ఫిక్స్‌డ్ డిపాజిట్ మరియు ట్యాక్స్ సేవింగ్ ఫిక్స్‌డ్ డిపాజిట్ స్కీమ్‌లు

అత్యుత్తమ వడ్డీరేటు మరియు రాబడిని కస్టమర్లకు అందిస్తుంది. అంతేకాదు, డీసీబీ ఎలైట్ ఎకౌంట్ కోసం అప్లయ్ చేసే వినియోగదారులు తమ బ్యాంక్ ఖాతా నెంబర్ కూడా ఎంచుకోవచ్చు.

డీసీబీ బ్యాంక్ చీఫ్ ఫైనాన్షియల్ ఆఫీసర్, శ్రీ భరత్ సంపత్ మాట్లాడుతూ ‘‘ తెలంగాణాలో భారతదేశపు మొట్టమొదటి ఆధార్ ఆధారిత ఏటీఎం పరిచయం చేయడం వల్ల వినియోగదారులు సంతోషంగా ఉన్నారు. ఇది వినూత్నమైనప్పటికీ అద్భుతమైన సదుపాయం. డీసీబీ బ్యాంక్‌కు తెలంగాణా అత్యంత ముఖ్యమైన మార్కెట్. ఈ రాష్ట్రం పట్ల మా నిబద్ధతకు నిదర్శనంగా ఈ ఏటీఎంలు మరియు శాఖలు నిలువనున్నాయి’’ అని అన్నారు.

శ్రీ నరేంద్రనాథ్ మిశ్రా, హెడ్ అగ్రి అండ్ ఇన్‌క్లూజివ్ బ్యాంకింగ్, డీసీబీ బ్యాంక్ మాట్లాడుతూ ‘‘ తెలంగాణా లోని డీసీబీబ్యాంక్ శాఖలు వినియోగదారులకు స్నేహ పూర్వక సేవలను అందిస్తున్నాయి. రైతుల నుంచి వ్యాపారవేత్తల వరకూ ఆఖరకు పాఠశాలలు, కాలేజీలు మరియు హాస్పిటల్స్‌కు అవసరమైన వినూత్నమైన ఉత్పత్తులు, సేవలను బ్యాంకు అందిస్తుంది. ఈ మూడు శాఖలను తెలంగాణాలో ప్రారంభించడం పట్ల మేం చాలా సంతోషంగా ఉన్నాం. తెలంగాణాలో మరింత విస్తరించడానికి ఆసక్తిగా చూస్తున్నాం’’అని అన్నారు.

**About DCB Bank**

DCB Bank Limited is a new generation private sector bank with 262 branches across 18 States and 2 Union Territories. It is a scheduled commercial bank regulated by the Reserve Bank of India. It is professionally managed and governed. DCB Bank has contemporary technology and infrastructure, including state-of-the-art and internet banking for personal as well as business banking customers and has launched India's first Aadhaar number and fingerprint based biometric ATMs.

For more details please visit www.dcbbank.com & http://www.akdn.org/akfed

**Kindly direct your enquiries to:**


*Gaurav Mehta*, Marketing & PR,
DCB Bank Limited
Cell phone: +91 9870432101

Email: gauravm@dcbbank.com

*Sreedhar K V*
Adfactors PR
Cell phone: +91 9848035385

Email: Sreedhar@adfactorspr.com